అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు : 04

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా జిల్లాకు ఎంతో లబ్ధి





ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతున్న ప్రధానమంత్రి, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంపీ కలెక్టర్ అధికారులు

**- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ ఎం.కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ నరేష్, బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటిగా వెనుకబడిన అనంతపురం జిల్లాని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన స్కీంకు ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే అత్యంత అల్ప వర్షపాతం నమోదు కాబడే రెండవ జిల్లా అయిన ఈ జిల్లాకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి మేలైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎరువుల వాడకం, యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడం, పంట సాగుల ప్రోత్సాహం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలో డ్రిప్ సౌకర్యం ప్రతి రైతుకి అందజేసినందువల్ల డ్రిప్ సౌకర్యాన్ని ఉపయోగించు కున్న జిల్లాగా దేశంలో రెండవస్థానాన్ని పొందిందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అనంతపురం జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా పిలవబడుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పథకం అమలు వల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశంలో 100 జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించగా, అందులో అనంతపురం జిల్లాతోపాటు శ్రీ సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ పథకం అమలుతో జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యం పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పంట అనంతర నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పథకంను సమర్థవంతమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మా నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, రెడ్స్ సంస్థ భానుజ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పప్పుశెనగ విత్తన పంపిణీ ఇంకెప్పుడో..?!

- ❖ ఇప్పటివరకు 25శాతం రాయితీ మాత్రమే ఖరారు చేసిన వ్యవసాయశాఖ
- ❖ పప్పుశెనగ తదితర విత్తనాలు లేక రబీ సాగు ప్రారంభానికి నోచుకోని దైన్యం
- ❖ జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో పంటల సాగుకు ఎదురు చూస్తున్న రైతులు
- ❖ అదును దాటిపోక ముందే ఆర్ఎస్‌కేల ద్వారా విత్తనం పంపిణీ చేయాలని వినతి

**ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

రబీ పంట కాలం ప్రారంభమైనా ప్రభుత్వం ఇప్పటివరకు నల్లరేగడి భూముల్లో పంటలు సాగు చేసుకోవడానికి అవసరమైన పప్పుశెనగ, పత్తి, దనియాలు తదితర విత్తనాల పంపిణీను చేపట్టకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సరైన సమయంలో పప్పుశెనగ విత్తనం అందించి ఉంటే ఈపాటికే అక్టోబర్ మొదటి వారం నుండే పంట పెట్టుకునేవారమని అంటున్నారు. వ్యవసాయశాఖ పప్పుశెనగ విత్తనాలను 25శాతం రాయితీతో అందించేందుకుగాను రాయితీ ఖరారు చేసిందికాని విత్తన ఏజెన్సీలకు ఇవ్వడానికి అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... జిల్లాలో 14 మండలాల్లో నల్లరేగడి భూములు ఉండగా అందులో ముఖ్యంగా ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాలు అగ్రభాగంలో ఉంటాయి. జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో రబీ పంటలు సాగవుతాయని అంచనాలు ఉండగా అందులో 70 నుంచి 75శాతం భూముల్లో పప్పుశెనగ, మిగిలిన వాటిలో దయనియాలు, పత్తి తదితర పంటలను రైతులు సాగు చేస్తారు. రబీ పంట కాలం అక్టోబర్‌లో మొదలై జనవరితో ముగియనుండగా సీజన్ ప్రారంభమై దాదాపు రెండు వారాలు కావస్తుండగా రైతులకు ప్రభుత్వం పప్పుశెనగ విత్తనాన్ని పంపిణీ మొదలే పెట్టకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ చివర్లోనే పప్పుశెనగ పంపిణీ పూర్తి చేసివుంటే ఇపాటికే విత్తనం పనులు పూర్తి అయ్యేవని రైతులు చెబుతున్నారు. వ్యవసాయశాఖ మాత్రం రైతులకు 25శాతం రాయితీతో పప్పుశెనగ పంపిణీ చేయడం జరుగుతుందని రాయితీను ఖరారు చేసిందని సమాచారం. క్వింటాల్ పప్పుశెనగ పూర్తి ధరను 7,800 రూపాయలుగా నిర్ణయించి 25శాతం రాయితీ పోనూ రైతు 5,850 రూపాయలు చెల్లించేలా నిర్ణయించినట్లు సమాచారం. అయితే విత్తన పంపిణీ ఎప్పటి నుంచి మొదలవుతుందని రైతులు ఎప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న విషయాలను నేటికీ ఖరారు చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విత్తనం ఎప్పుడు పంపిణీ చేస్తుందో తాము ఎప్పుడు విత్తులు ఎప్పుడు ప్రారంభించాలోనని వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులు ఇబ్బందులు పడకుండా ఇదివరకటి తరహాలో ఆర్ఎస్‌కేల ద్వారా రబీ పంట కాలానికి అవసరమైన పప్పుశెనగ, దనియాలు, పత్తి తదితర విత్తనాలను పంపిణీకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది.



# ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తాం

**- వైద్యులు సిబ్బందితో ఎమ్మెల్యే బాలకృష్ణ సమావేశం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ, కలెక్టర్ శ్యాం ప్రసాద్

**హిందూపురం టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

హిందూపురం ప్రభుత్వాసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తామని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మూడు రోజుల నియోజకవర్గం పర్యటనలో భాగంగా హిందూపురం వచ్చిన ఎమ్మెల్యే బాలకృష్ణ మొదటి రోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి వైద్యులు సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైద్యులు కొరత సిబ్బంది కొరత మందుల కొరత వీటిపై సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగిందని ముఖ్యమంత్రితో మాట్లాడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా కొత్త మార్చురీ కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులకు బాలకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి పూర్తిగా నిర్వీర్యమైందని ఆసుపత్రిని పట్టించుకోలేదని విమర్శించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అన్ని జడమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, ఆసుపత్రి సూపరెంటెంట్ అన్నపూర్ణ వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వనంలో మనం..!

- ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటి రక్షించాలి..!!
- గ్రీన్ సత్యసాయి జిల్లాను రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా వ్యాప్తంగా 27 లక్షల పైబడి మొక్కలు నాటారు
- మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



వనం మనం కార్యక్రమంలో కలెక్టర్‌తో అధికార బృందం

**గోరంట్ల, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

గ్రీన్ సత్యసాయి జిల్లాను రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇందుకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అన్నారు. గ్రీన్ శ్రీసత్యసాయి వనం మనం కార్యక్రమంలో భాగంగా శనివారం గోరంట్ల నుండి బడే నాయక్ తాండ మీదుగా వెళ్ళే హైవే 342 రహదారి పక్కన సామాజిక అటవీ విభాగం డిఎఫ్ఓ జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో చింత, నేరేడు, అల్లనేరేడు, వేప, దిరిసినుము, తదితర మొక్కలను నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా

మిగతా 4లో...

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



అభ్యుదయ రైతులను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. శనివారం దేశ రాజధాని ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం"ను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాలు నుండి కలెక్టర్ తో పాటు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అభ్యుదయ రైతులు , మహిళ రైతులు, ఎఫ్పిఒ రైతులు తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం ధనధాన్య కృషి యోజన పథకం అమలుకు దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ప్రత్యేకంగా ఎంపిక చేశారని.. అందులో మన సత్యసాయి జిల్లా కూడా ఒకటి అన్నారు. తద్వారా మన జిల్లా కూడా ఈ సంవత్సరం లబ్ధి పొందనున్నదని చెప్పారు. రైతు సోదరులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్ హామీల్లో అత్యంత కీలకమైన ఖిఅన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకంఖి ద్వారా ఏడాదికి రూ.20వేలను అర్హులైన రైతులకు అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుకు ఆర్థిక సహాయం మాత్రమే కాదు. గౌరవం, భరోసా ఇచ్చే పథకం అని, రైతు ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. అనంతరం అభ్యుదయ రైతులను ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.సువర్ణ, జిల్లా వ్యవసాయాధికారి వి.రామునాయక్, ఉద్యాన, పశువైద్య , పట్టు, మత్స్య, పరిశ్రమ, డ్వామా, డిఆర్డిఏ శాఖల జిల్లా అధికారులు, అభ్యుదయ రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమాన్ని విస్మరించి సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్న కూటమి నేతలు

**- రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి స్వార్థ ప్రయోజనాలకు ప్రజా ప్రతినిధులు పాకులాడుతున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ర్పభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారై వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయన్నారు. రెండు ఖరీఫ్ సీజన్‌లు పూర్తి అయి, రెండో రబి సీజన్ మొదలవుతున్నా ఒక్క సీజన్‌లో కూడా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోగా దళారులదే రాజ్యంగా మారిందన్నారు. అంతేకాకుండా రైతులు పూర్తిగా అనావృష్టితో నష్టపోయినా ఇన్‌పుట్ సబ్సిడి, భీమా కూడా అందించలేక పోయారని విమర్శించారు. ఆగస్టులో కురిసిన వర్షాలకు రబి సీజన్‌లో పంట సాగు చేద్దామంటే రైతులకు విత్తనాలు కూడా అందుబాటులో ఉంచడం లేదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోంది తప్పా రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. తాము పలు మార్లు రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా వాటిని పట్టించు కోలేదని ఆరోపించారు. తక్షణమే రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంతోపాటు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందించాలని ఆయన ఆరోపించారు. అదే విధంగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలుపుదల చేశారన్నారు. దీంతో ఆరోగ్య శ్రీ సేవలు అందక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదలకు దోహదపడే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి, వైద్య సేవలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు విభాగం అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు పెంచేందుకే పరిశ్రమలు

**- హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హిందూపురం వచ్చిన బాలకృష్ణ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కలిసి ఏపీఐఐసీ వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. హిందూపురం ప్రాంతంలో ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు వస్తాయని తెలిపారు. కొత్త పరిశ్రమలు వస్తే స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. పరిశ్రమ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయే రైతులకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాది అని అన్నారు. భూముల కోల్పోయే రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు.

# వికలత్వాన్ని శాపంగా భావించవద్దు, అవమానించవద్దు

- వారికి చెయ్యి అందించి ప్రోత్సహిద్దాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- రాప్తాడులో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల ఎంపిక శిబిరం
- ఆర్డిటి సంస్థ ఇచ్చిన ప్రోత్సాహాన్ని మరువలేం
- త్వరలోనే ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్‌కు సంబంధించిన శుభవార్త వింటాం




మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత




**రాప్తాడు, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

వికలత్వాన్ని ఎవరు శాపంగా భావించవద్దని అలాగే వారిని చూసి అవమానించవద్దని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల ఎంపిక శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 168 మంది, ఇతర పాఠశాలల్లో 312మందిని మొత్తం 480 మందిని గుర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. మేనరికపు వివాహాల ద్వారా చాలామంది పిల్లలు వికలత్వంతో పుడుతున్నారని, దీని వలన వారు పడే ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉంటాయన్నారు. అయితే ఇలాంటి వారిని చూసి ఎవరు కించపరచ వద్దన్నారు. వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మేనరికపు పెళ్లిళ్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. పిల్లలు వికలత్వంతో పుట్టినప్పటికీ చాలామంది తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారిని పెంచుతున్నారని, రేపు వారు ఉన్నత స్థానాలకు వెళ్ళిన తర్వాత వీరిని ఆదర్శంగా తీసుకుంటారన్నారు. వికలాంగుల కష్టాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3వేలు రూపాయలు ఉన్న పింఛన్ 6వేలు చేశారని అన్నారు. ప్రతి మండలంలో భవిత సెంటర్ కు హాజరయ్యే అంగ వైకల్యం గల పిల్లలకు సెక్యూరిటీ అలవెన్సు కింద రూ.4వేలు ఇస్తారన్నారు. ట్రాన్స్ పోర్ట్ అలవెన్సు గతంలో 4 వేలు ఉండగా ప్రస్తుతం 6 వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. ప్రతి మంగళవారం అంగవైకల్యం గల పిల్లలకు ఫిజియోతెరపి, స్పీచ్ థెరపీ, పరిసరాలపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇంకా అనేక ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పిస్తోంద న్నారు. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు ఆర్డిటి సంస్థ కూడా దివ్యాంగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కొన్ని వేల మంది దివ్యాంగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన సంస్థ ఆర్డీటీ అన్నారు. ఇలాంటి సంస్థను కాపాడుకునే బాధ్యత మాపై ఉందన్నారు. అందుకే ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసినట్లు వివరించారు. త్వరలోనే ఇందుకు సంబంధించి ఒక శుభవార్త అందుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## బాలిక ఆరోగ్యమే సామాజిక అభివృద్ధి

### హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

గుమ్మఘట్ట అక్టోబర్ 11 ప్రభాత వార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కిషోరి బాలికల ఆరోగ్యం పరిరక్షిస్తూ బాలికా విద్యను పెంపొందించి బాల్య వివాహాలు వివక్ష నిర్మూలిస్తే అదే సామాజిక ప్రగతి అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కించే లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో కిషోర బాలికలతో బాలికా దినోత్సవం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరతరాలుగా ఆడ కూతురిపై అన్యాయాలు ,అవిద్య, అత్యాచారాలు బాల్య వివాహాలు ,జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరంలో లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడ కూతురు వద్దని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని వీటన్నిటికీ చదువు, ఆర్థిక సాధికారత పెంచుకోవడం ద్వారా ఆడ కూతురు ను సంరక్షించుకోవచ్చునని చెప్పారు. ఖిఖిఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలిఖిఖి అనే జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన పుస్తకాన్ని బాలికలకు ఉచితంగా పంచారు. అనంతరం బాల్య వివాహాలు చేసుకోమని చదువుకుంటామని యుక్తవ యసు భాలికలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ చాందిని అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, విద్యావంతురాలు కావ్య శ్రీ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన యువనేత

బ్రహ్మసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త



చందన కుటుంబ సభ్యులు పరామర్శిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలలో 9 వతరగతి చదువుతు అనారోగ్యంతో మృతి చెందిన కోడిపల్లి గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన చందన కుటుంబాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరామర్శించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ధర్మతేజ మీ కూతురు మృతిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిని పరామర్శించిన వైయస్సార్సీపి నాయకులు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త



తిమ్మారెడ్డిని పరామర్శిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం నంజాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు బళ్లారి నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బ్రహ్మసముద్రం మండలం వైయస్సార్సీపి మండల రైతు విభాగం అధ్యక్షుడు తిమ్మారెడ్డిని వైఎస్సార్సీపీ నాయకులు పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు అని ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి గోపాల్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ విభాగం కార్యదర్శి మహేష్ స్వామి, ఎరడికే రా ఎర్రి స్వామి నజీర్, తదితరులు పరామర్శించారు.

## కంబదూరు లో చిరుత సంచారం...

**- భయాందోళనలో రైతులు - గొర్రెల మందపై దాడి చేసిన చిరుత**

కంబదూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త



చిరుత దాడిలో గాయపడిన గొర్రె, ఇన్ సెట్ లో మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు మంజుల

కంబదూరు మండల కేంద్రంలో చిరుత సంచారం స్థానిక రైతులను భయాందోళనకు గురిచేస్తుంది. వివరాల్లోకి వెళితే కంబదూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక భాగాన నివాసముంటున్న మంజుల కు సంబంధించిన గొర్రెల మందుపై శుక్రవారం అర్ధరాత్రి చిరుత దాడి చేసి ఒక గొర్రెను గాయపరిచినట్లు బాధితులు శనివారం మీడియాకు తెలిపారు. గతంలో కూడా ఓ గొర్రెను చిరుత హతమార్చి ఎత్తుకెళ్లినట్లు వారు వాపోయారు. చిరుత దాడులవల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. చిరుత సంచారంతో రాత్రి సమయంలో పొలాల్లోకి వెళ్ళే రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత గొర్రెల కాపర్లు, రైతులు కోరుతున్నారు.

## డీఎస్సీ 2025లో విజేతలైన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త



ఉపాధ్యాయులతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సి 2025 లో ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన అభ్యర్థుల ను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నందు శనివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా కొలువు తీరిన ఉపాధ్యాయులకు బోధనలో మెలుకువలు పాటించాలన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణ తో ఉండాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో గౌరవమైనదని విద్య ను పదిమంది నేర్పి వారిని ప్రయోజకులను చేయడమే మనం సమాజానికి ఇచ్చే గౌరవం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి లో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం అని మన క్రమశిక్షణ మనల్ని ఉన్నత స్థాయికి చేర్చుతుందన్నారు. 14మంది ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖధికారులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సర్వీస్ బుక్ తో పాటు మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీధర్ ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురిపై ఎస్సి, ఎస్టి కేసు నమోదు

గుత్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పాత సిపిఐ కాలనీలో ఓ దర్గా ప్రహరీ విషయంలో ఎంఆర్పిఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సునీతను కులం పేరుతో దూషించిన కేసులో పోలీసులు ముగ్గురిపై ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేశారు. బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు భాగ్యమ్మ, అనిల్, పద్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వేణురెడ్డి

హిందూపురం టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త

హిందూపురంపట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీకార్యాలయంలో నియోజక వర్గ ముఖ్యనేత వేణురెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి కేక్ కట్ చేసి వైసిపి నాయకులు కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోగ్యవంతుడిగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్‌కు డాక్టరేట్

డి.హిరెహాళ్ అక్టోబరు 11 ప్రభాతవార్త



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉండాల హనుమం తరెడ్డి ఆస్ట్రాలజీలో అరుదైన డాక్టరేట్ పట్టాను శనివారం అందుకున్నారు. డి.హిరేహాళ్ మండ లం గొడిశలపల్లి గ్రామానికి చెందిన ఉండాల హనుమంతరెడ్డి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి ఆస్ట్రాలజీకి సంబంధించి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆయన ఎన్నో ఏళ్లుగా ఆస్ట్రాలజీ ద్వారా అనేక మందికి సేవలందిస్తూ అందరి మన్ననలు అందుకుంటూ ఆస్ట్రాలజీ సేవలు అందిస్తున్నారు. ఆయన ఆస్ట్రాలజీ తో పాటు తెలుగుదేశంపార్టీలో తనదైన శైలిలో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీలో అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ డి.హిరేహాళ్ మండల తెదేపా కన్వీనర్ గా నియమించగా చురుకైన పాత్ర పోషించి తనదైన శైలిలో ఆ పార్టీ స్థానిక నాయకులతో కలిసి సమన్వయంతో మిలిగి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలు శ్రీనివాసులు పార్టీ పెద్దలతో చర్చించి ఆయనకు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అప్పగించారు. ఆస్ట్రాలజీలో డాక్టర్ పట్టా అందుకున్న ఆయనకు మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్యాతన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు

గుమ్మఘట్ట అక్టోబర్ 11 ప్రభాత వార్త



క్యాతన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

గుమ్మఘట్ట మండలం కెపి కుంట గ్రామానికి చెందిన పూజారి సన్న క్యాతన్న మరణవార్త తెలుసుకుని క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న గ్రామానికి చేరుకొని సన్న క్యాతన్న భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలిపారు ఈకార్యక్రమంలో ,బేలోడు సంజీవ, సత్యనారాయణ, పాలయ్య, తలరి రాముడు , ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు ఎన్‌జిజివో అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్‌జిజివో నూతన కమిటీ

కంబదూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

కంబదూరు మండలం ఎన్‌జిజివో అసోసియేషన్ నూతన కమిటీని శనివారం కళ్యాణదుర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌జిజివో అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షులుగా ఉమా మహేష్, ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి సీనియర్ కామ్రేడ్ కిషోర్ చౌదరి, ట్రెజరర్ మధు బాబు , సవరమ్మ నరసింహారావు జాన్సన్, సురేష్ బాబు, శివలింగప్ప, శమంతకమణి, రాణి,మంజులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రమోహన్, వెంకటేష్ బాబు ,రవికుమార్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కంచిసముద్రంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

లేపాక్షి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో దాదాపు 6 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నేత నాగరాజు, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, శనివారమప్ప తదితరులు భూమి పూజ చేశారు. గత కొంతకాలంగా గ్రామంలో రహదారి గుంతలమయై ఉండేది. ఈ విషయాన్ని టిడిపి నేత నాగరాజు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన నాగరాజు తన సొంత నిధులు 6 లక్షల రూపాయలను డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణానికి వెచ్చించారు. ఈ నేపథ్యంలో శనివారం డ్రైనేజి, సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నాగరాజును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

## కలసికట్టుగా పుట్టపర్తిని అభివృద్ధి చేద్దాం మాజీ మంత్రి పల్లె



పల్లెను సన్మానిస్తున్న పోతుల సురేష్

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న మాజీ మంత్రి పల్లెను శనివారం బిజెపి నాయకులు పోతుల సురేష్ తో పాటు ఆ పార్టీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్ హరికృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సునీల్ వైట్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మాజీ మంత్రి పల్లెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని మాజీ మంత్రి పల్లె బీజేపీ నాయకులను కోరారు. కూటమి పార్టీల సహకారంతో పుట్టపర్తి అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని సూచించారు. అదేవిధంగా భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని, ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు పుట్టపర్తికి విచ్చేస్తారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్, కళ్యాణ్, కన్వీనర్ బాలగంగాధర్, సురేంద్ర,రామాంజనేయులు టిడిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, గంగాధర్ నాయుడు, అంబులెన్స్ రమేష్, సురేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### -అనేక అంశాలు వివరించిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ



బూదగవి గ్రామ సచివాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో మాట్లాడుతున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ

ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామ సచివాలయంలో శనివారం పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ మాట్లాడుతూ బాలికలు, లింగ, విద్య, పోషణ, వైద్యం తదితర అన్ని విషయాల్లో వివక్షకు గురువుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. మగ పిల్లవాడే వంశోద్ధారకుడిగా ఉండాలనే మూఢ నమ్మకాల కారణంగా భ్రూణ హత్యలు జరిగి ఆడ బిడ్డల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందన్నారు. బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరమని తద్వారా బాలికల ఆరోగ్యం చెడిపోయి టీనేజ్ గర్భం రావడంతో మాతా, శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. ఆడపిల్లల్లో అక్షరాస్యత పెరిగినపుడే కొంత వరకు వివక్ష తగ్గుతుందన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, గౌరవిద్దాం అనే నినాదాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్‌ఈవో వేణుగోపాల్, ఆరోగ్య సహాయకుడు ఎం.ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్ఎం మంజుల, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు మల్లమ్మ, లాల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి 13, 14 తేదీల్లో నిరసనలు

### -కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి

కౌలు రైతుల సమస్యల పరిష్కారానికై ఈనెల 13, 14 తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో కౌలు రైతులు పెద్దఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కౌలురైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయల సాయంఅందించాలని, స్కేల్‌ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కౌలురైతులకు బ్యాంకు లద్వారా పంట రుణాలు అందించాలని, కౌలు రైతులు సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్‌నమోదు చేయాలన్నడిమాండ్లతో నిరసనకార్యక్రమం జరుగుతుందన్నారు. తొలిరోజు ఈనెల 13న ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు.

## విద్యతోనే బాలికల భవిష్యత్తు మారుతుంది

### సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్

### కేజీబీవీలో ఘనంగా బాలికా దినోత్సవం

బత్తలపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై సోమశేఖర్

బాలికలకు బాలురతో సమానంగా విద్యను అందిస్తే వారి భవిష్యత్తు తో పాటు కుటుంబ భవిష్యత్తును మార్చిన వారవుతారని సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు అన్నారు.శనివారం మండలంలోని సంజీవపురం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం అధ్యక్షతన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా బాలలసంరక్షణ విభాగం,ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సర్వశిక్షఅభియాన్ సమన్వయం తో అంతర్జాతీయ బాలికా దినోత్సవంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎర్రమ్మ,దేవయాని, ఎస్సైసోమశేఖర్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాలిక విద్యను ప్రోత్సహించడానికి అనేక పథకాలు ప్రవేశపెడుతోందని తల్లిదండ్రులు కూడా బాలికలను పాఠశాలలకు పంపి విద్యాభివృద్ధికితోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.ఆడపిల్లల విద్య యొక్క ప్రాముఖ్యతను, అన్నింటిలోనూ ఆడవారి భాగస్వామ్యం గురించి వివరించారు,పోషకాహార విలువలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.బాల్య వివాహ చట్టం,లైంగిక వేధింపుల చట్టం,సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల చట్టాలపైన అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ మా లో భాగంగా పోషకాహార విలువలను తెలుపుతూ అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంతకుమునుపు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.బాల్య వివాహల ను నిరోధించడం, సమస్యలను తెలుపుటకు అందుబాటులో ఉన్న అత్యావ సర ఫోన్ నెంబర్లు బాలల హక్కుల గురించి వివరించారు.గృహహింస, మానసిక వేధింపులు,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి వాటిపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీకాంత,ఐసిడిఎస్ సిబ్బంది,కేజీబీవీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయండి

### -పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి పార్టీను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, పి.రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ గడిచిన వందేళ్ళుగా సీపీఐ పార్టీ దోపిడిలేని వర్గరహిత సమాజం కోసం పేద బడుగు బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల శ్రేయస్సు కోసం ఉద్యమాలను నిర్వహించి ప్రజల కోసం పనిచేసే పార్టీగా కొనియాడబడుతోందన్నారు. దేశంలోని అన్నివర్గాల ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ పార్టీ పాలకులు ఎందరు మారినా ప్రజల పక్షాణే నిలుస్తూ వస్తోందన్నారు. పార్టీ బలోపేతం కోసం శ్రేణులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు చెన్నరాయుడు, రామాంజినేయులు, సుల్తాన్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పార్వతీ ప్రసాద్, కార్మిక సంఘం జిల్లా నాయకులు పెరుగు సంగప్ప, రజాక్‌వలి, పురిడి తిప్పయ్య, గన్నే మల్లేసి, రమణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి ద్వారా పేదలకు ఉపయుక్తం

గుత్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి కుటుంబాలకు, ఆర్థికంగా ఉపయుక్తమని టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తద్వారా నిత్యవసరవస్తువుల సరుకుల ధరలు తగ్గు ముఖం పట్టాయన్నారు. ఈ అంశం పట్ల కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, నూర్‌భాషా సంఘం డైరెక్టర్ బద్రీవలి, న్యాయవాది సోమశేఖర్, నాయకులు చికెన్ శీనా, రామకృష్ణ, సునీత, శ్రీదేవి, ఇలియాజ్, పిన్నెల్లి కృష్ణయ్య, సినిమా చౌదరి, రంగారెడ్డి యాదవ్, రామరాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

అమరాపురం అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం అంబేద్కర్ స్మృతి వనం ప్రహరీ గోడ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం మరియు అమరాపురం బస్టాండ్ సిసి రోడ్డు ఏర్పాటు కు గాను దాదాపు 67 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఎంపీ పార్థసారథి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ నాయకులు పి ఆర్ నరసింహమూర్తి, చన్నప్ప, డీలర్ నాగరాజ, నవీన్, సిద్దేశ్వర, నరసింహమూర్తి, తదితరులు ప్రసంగించారు. ముఖ్యంగా స్మృతి వనం ప్రహరీ కూడా భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు దళిత సోదర సోదరీమణులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, రామచంద్రప్ప, కెంచప్ప,, ఈశ్వరప్ప, రఘు, మహాలింగప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి కవాతు



కవాతు ర్యాలీ చేపడుతున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

కళ్యాణదుర్గం టౌన్ ,అక్టోబర్ 11, ప్రభాత వార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళ్యాణదుర్గం మండలం చెర్లోపల్లి గ్రామంలో శనివారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విజయదశమి ఉత్సవ కవాతు నిర్వహించారు. కవాతు అనంతరం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి ఆర్ఎస్ఎస్ విభాగం ప్రచారకర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో వేల సేవ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. దాదాపు 40 దేశాలలో సంఘ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. కులాల బేధం విడనాడి హిందువులంతా బంధువులుగా మెలగాలని ఆకాంక్షించారు. హిందు ధర్మరక్షణ ప్రతి గ్రామానికి విస్తరింపజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ,హిందూ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దాసరి వన్నూరు స్వామి, సంఘ్ మండల ప్రముక్ పూజారి తిప్పేస్వామి, బంగారు మల్లారెడ్డి, వీరేంద్ర, సర్పంచ్ విరూపాక్షి ,ప్రభాకర్, లేపాక్షి, విరూపాక్షి, మర్రి స్వామి, తిప్పేస్వామి వినయ్, గిరీష్ బీటీ వన్నూరు స్వామి, సురేష్, దేవరాజు, లోకేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చెర్లోపల్లి, లక్ష్మంపల్లి, చిన్నంపల్లి, బొచ్చుపల్లి మరియు పరిసర గ్రామాల స్వయంసేవకులు, స్థానిక ప్రముఖులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చాలి



మంత్రి నారాలోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం, మంత్రి సవితమ్మను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ప్రాథమిక స్థాయి నుంచి రాష్ట్రంలో హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధినకు సహకరించాలని హెచ్‌ఆర్‌డి, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్, ఆర్‌టిజి శాఖ మంత్రి నారాలోకేష్‌కి శనివారం హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, హిందీ సేవా సదన్ వ్యవస్థాపకుడు ఎస్.గైబువల్లి ప్రతినిధుల బృందం విన్నవించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. హిందీ భాష నేర్చుకోవడం వలన దేశంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి పొందవచ్చునని, ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ మూడవ స్థానంలో ఉందన్నారు. మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హిందీ ప్రచార సభ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. అదే విధంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. హిందీ భాషాభివృద్ధినకు తమ వంతు కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో హిందీ ప్రచార సభ సభ్యులు శివా, రవిప్రసాద్‌రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు శాస్త్రీయ అవగాహన అవసరం

- జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన



**అవగాహన కల్పిస్తున్న జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ఆడపిల్లలకు శాస్త్రీయ అవగాహన తప్పనిసరిగా అవసరమని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక మహిళా విభాగం సమత ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం కురుగుంట బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్లో ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లలు చిన్న వయసు నుంచే తమపై తాను అవగాహన పెంచుకోవడంతోనే అపోహలు తొలగి పరిపక్వత సాధ్యమవుతుందని దానివల్ల జాగ్రత్తగా వ్యవహరించగలరని అన్నారు. ఒక కుటుంబం ఎదుగుదల శాస్త్రీయ అవగాహన కలిగిన ఆడపిల్ల పైనే ఆధారపడి ఉంటుందని దాన్ని పెంచుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు సదస్సు అనంతరం ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగజ్యోతి సమత జిల్లా కన్వీనర్ రాధా, ప్రిన్సిపాల్ సునీత,సమతా నాయకులు నాగరత్న, లక్ష్మి, జెవివి నాయకులు తిరుపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం





ఆర్థిక సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

**శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ప్రమాదంలో మృతి చెందిన తరిమెల గ్రామానికి చెందిన మలిశెట్టి నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు శింగనమల మార్కెట్‌యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు శనివారం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రంగస్వామి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు కూలీ పని చేసుకుని జీవించే మలిశెట్టి నాగలక్ష్మి మృతి తన మనస్సును కలచివేసిందని, పనికి వెళ్తేగాని కుటుంబం గడవని రంగస్వామి ప్రమాదంలో కాళ్లు చేతులు విరగడం చాలా బాధాకరమని ఈ ప్రమాద సంఘటన తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఆ కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి నాగలక్ష్మి భౌతిక కాయానికి ఆయన నివాళులు అర్పించారు. ఆయన వెంట టిడిపి బిసి సెల్ నాయకులు బెస్తనారాయణస్వామి, దండు సతీష్, తరిమెల గ్రామ ఉపసర్పంచు కుళ్లయ్య, రంగస్వామి, రామదాసు, యోగ, గంపయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి



ఈకేవైసీ ప్రక్రియను పరిశీలిస్తున్న డ్వామా పిడి సలీం భాష

**కూడేరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కూడేరు, అరవకూరు, కమ్మూరు, ముద్దలాపురం గ్రామ పంచాయతీలలో కూలీలకు ఈకేవైసీ ప్రక్రియను డ్వామా పిడి సలీం భాష శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలి లేదా శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు మంజునాథ్, సంబందిత గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పనులకు వెళ్లే రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుషి శృంగమహాముని జ్ఞాపకార్థం అన్నదానం

**శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మ వద్ద శనివారం రుషిశృంగ మహాముని, శ్రీరంగరాయుల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ యాదవ్ మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం శింగనమల మాసుల బాలప్ప కుటుంబ సభ్యులు వచ్చిన భక్తాదులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని స్వామివారి భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న భక్తులు



# కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఎంపి





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, సమావేశానికి హాజరైయిన రైతులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

వ్యవసాయం ఆదారిత విభాగాలకు ప్రధానమంత్రి ధన్ ధ్యాన యోజన కింద ప్రధాని నరేంద్రమోడి విడుదల చేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామం నందు ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిదిలోని ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చేపడుతున్న పిఎండిడికెవై ప్రోగ్రామ్‌లో భాగంగా 42,000 కోట్ల రూపాయలు విడుదల చేయగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించడం జరిగింది. కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకుంటూ నీరు సద్వినియోగం కింద డ్రిఫ్ సరఫరా చేయడంలో అనంతపురం జిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. పంటల్లో మేలైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అదిక దిగుబడులు సాదించవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుభంద రంగాలనుండి అధికారులు హాజరైయి రైతులకు ఆయా విభాగాల్లో నూతన సాంకేతిక యాజమాన్య పద్దతులు వివిధ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట విజయ్‌శంకర్ మాట్లడుతూ పంటలకు ఎరువులు తగిన మోతాదులో ఉపయోగించడం వలన భూమిని ఆరోగ్యంగా ఉంచవచ్చునన్నారు. డాక్టర్ వసుంధర పాల్‌టెక్నిక్ ప్రిన్సిపాల్ మాట్లడుతూ వ్యవసాయ పంటలో తగిన యాజమాన్యపద్దతులు పాటిస్తే అదిక దిగుబడులు సాదించవచ్చును. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తీరు అభినందనీయం

- ఆర్థికంగా రాజకీయంగా ఎదగండి - అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు ప్రశంసనీయమని, అదే సమయంలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ వివిధ సామాజిక వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తుండడం హర్షనీయమని, అయితే గాండ్ల కార్పొరేషన్ కమిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నదని, వెంటనే రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్‌కు నూతన కమిటీని నియమించి తమ సామాజిక వర్గ గౌరవాన్ని పెంచాలని అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియుపిఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురంలోని శ్రీ విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ భవన్‌లో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి.నరసింహుడు అధ్యక్షతన నిర్వహించిన అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వాకాటి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆత్మీయ అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు చీమకుర్తి రెడ్డి రమేష్, అనంతపురం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, కోశాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ, గాండ్ల తెలికుల కులస్తులు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, వెనుకబాటితనాన్ని అధిగమిస్తూ ఎదగాలని ఆకాంక్షించారు.. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 35 మంది ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన నూతన ఉద్యోగులను, వివిధ ఉద్యోగాల్లో పదోన్నతులు పొందిన ఉద్యోగులను, పదవీ విరమణ చేసిన, అలాగే ఈ ఏడాది ఈ ఏడాది ఆగస్టు 15న అవార్డులు పొందిన ఉద్యోగులను శాలువలు కప్పి, మోమెంటోలు అందించి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



పలువురు నేతలను సన్మానిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం రాష్ట్ర శాఖ మహిళా కార్యదర్శి కె.విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ.కుమార్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున, చిగిచెర్ల నాగరాజు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పెరవల్లి రమేష్, సహాయ కార్యదర్శి బసవరాజు, రామాంజనేయులు, రణకుమార్, ముత్యాల ప్రసాద్, మహిళా ప్రతినిధులు టీచర్ సుభద్ర, కాలసముద్రం రత్నమ్మ, బచ్చల శైలజ, అనంతపురం జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సుభాష్ చంద్రబోస్, లక్ష్మినారాయణ, రామాంజనేయులు, గంగాధర్, రణ కుమార్, ముత్యాల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ

**గుడిబండ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుళ్ళాయప్ప సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్‌పట్ల అవగాహన కలిగిఉండాలని అలాగే బాల్యవివాహాలను ప్రోత్సహించ చరాదని, రోడ్డు నిబంధనలు పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రమణ, కానిస్టేబుల్ లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజిటియుపిఎస్ఎస్ అనంత జిల్లా నూతన అధ్యక్షుడిగా చిగిచెర్ల నాగరాజు

- ప్రధాన కార్యదర్శిగా పెరవలి రమేష్
- రాష్ట్ర కార్యవర్గంలోకి తాజా మాజీ అధ్యక్షుడు జి.నరసింహుడు

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**



చిగిచెర్ల నాగరాజు, పెరవలి రమేష్

అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ (ఏజిటియుపిఎస్ఎస్ఏపీ) అనంతపురం జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా చిగిచెర్ల నాగరాజు (టీచర్)ను, ప్రధాన కార్యదర్శిగా పెరవలి రమేష్ (టీచర్)ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. శనివారం అనంతపురంలోని విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన "గాండ్ల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమం అనంతరం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేడికుర్తి రెడ్డి రమేష్ సంయుక్తంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ప్రకటించారు. అలాగే, ఇప్పటివరకు అనంత జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించిన జి.నరసింహుడు (టీచర్)ను రాష్ట్ర కార్యవర్గానికి తీసుకున్నారు. వీరితో పాటు ఏజిటియుపిఎస్ఎస్ అనంత జిల్లా కార్యవర్గంలోకి ఆదిశేషు(టీచర్)ను తీసుకుంటూ ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గంలో తీర్మానించారు. అలాగే జేఏసీ కార్యవర్గంలోకి ముత్యాల ఆదినారాయణను తీసుకునేలా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే పురుషోత్తమ కుమార్ (కేపీ.కుమార్), జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు బసవరాజు, మల్లికార్జున,మహిళ ప్రతినిధులు కాలసముద్రం రత్నమ్మ,బచ్చల శైలజ పాల్గొన్నారు.

## అన్ని రంగాలలోనూ బాలికలు పైచేయి సాధిస్తున్నారు

### ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప



**చిల్డ్రన్స్ హోమ్ బాలికలతో ఆర్డిటి రీజినల్ డైరెక్టర్**

**బత్తలపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలోనూ పై చేయి సాధిస్తున్నారని ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి ఫీల్డ్ కార్యాలయంలోని ఆర్డిటి చిల్డ్రన్స్ హోమ్ లో అంతర్జాతీయ బాలిక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బత్తలపల్లి రీజియన్ డైరెక్టర్ హనుమంతప్ప ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అందుకు కుటుంబ తోడ్పాటుతోనే సాధ్యమవుతోందన్నారు. ఆర్డిటి సంస్థ కూడా మహిళలు స్వశక్తితో రాణించాలనే ఉద్దేశంతోనే మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. నేటి బాలికలే నాటి మహిళలని బాలికలు విద్యలో రాణిస్తే కుటుంబము సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అంతకుమునకు సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ చేసి పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు పుష్పలత, సరోజ,ఎల్లప్ప,గిరిరాజు, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పండిత పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సి.ఎర్రిస్వామి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



సి.ఎర్రిస్వామి

ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సి.ఎర్రిస్వామి తెలుగుపండితులు వారిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం జరిగింది. 98 వసంతాలు పూర్తి చేసుకున్న పండిత పరిషత్ భాషా పండితుల సమస్యల పట్ల అనేక పోరాటాలు చేసి 2017, 2019లో జరిగిన పండితుల ఉన్నతీకరణలో పండితులకే కట్టబెట్టిన 14, 15 జీవోల సాధనలో చురుకైన పాత్ర పోషించిన ఎర్రిస్వామిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం పట్ల రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో పండితుల సమస్యల కోసం చురుకైన పాత్ర పోషించాలని జిల్లా అధ్యక్షుడు వి.హనుమేష్, ప్రధాన కార్యదర్శి జి.తులసిరెడ్డి కార్యవర్గ సభ్యులు గురివి రెడ్డి, సంజీవకుమార్, రవికుమర్, నవీన్, ధనుంజయ, గోపాల్, రమణారెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గంజాయి మెక్కలను స్వాధీనం చేసుకున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలోని గార్లదిన్నె మండలం కోటంక గ్రామ పరిదిలో శనివారం ఒక పోలంలో రెండు గంజాయి మెక్కలు ఉన్నాయని గుర్తించినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ హసీన తెలిపారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ భూమియజమాని సుబ్బిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గంజాయి మెక్కలను అతని సొంత వినియోగానికి పెంచినట్లు తెలిసింది.అయితే ఇది ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం నిషేదితమైనదని గుర్తించి,గంజాయి నేరం వృద్దిచెందే లోపే కట్టడిచేయాలనే ఉద్దేశ్యంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని గంజాయి మెక్కలు స్వాదీనంచేసుకొని సంబందిత భూయజమాని పై కేసునమోదుచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్, అనంతపురం, బుక్కరాయసముద్రం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల ఆత్మబంధువు వైఎస్.జగన్

- కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం
- వైసిపి ఎస్సీ విభాగం సమావేశంలో నేతలు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైసిపి నేతలు

**అనంతపురం సిటీ, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

దళితుల ఆత్మబంధువు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పలువుఉ నతలు కొనియాడారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన, ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్‌బాబు, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహ్మద్ వసీంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులకు సముచిత స్థానం కల్పించిన ఘనత వైసిపి హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి నామినేటెడ్ పదవి వరకు దళితులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సమిష్టిగా పని చేసి పార్టీ బలోపేతం కోసం క ృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా ప్రతి ఒక్కరం పని చేశారన్నారు. వైసిపి హయాంలో దళితులకు జరిగిన మేలు కూటమి ప్రభుత్వంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నగర నేతలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సుధీర్ మంజుల దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

## అంబేద్కర్ గురుకులాలకు పాత టైం టేబుల్ ప్రవేశపెట్టాలి

- యస్.టీ.యు సాంఘిక సంక్షేమ గురుకుల విభాగం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఉపాధ్యాయులకు పాత టైం టేబుల్ ప్రవేశపెట్టాలని ఎపి ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు వి.రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురము, ఉపాధ్యాయ భవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల టీచర్స్ జిల్లా సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలలో జీవో నెంబర్ 46 (ఎస్‌ఓపి) ప్రకారం 7.45 నిమిషాల నుండి 3.00గంటల దాకా టైం టేబుల్ ప్రస్తుతం అమలులో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో చాలా గురుకులాలలో క్వార్టర్స్ లేవని ఉన్నా, ఆర కొరగా ఉన్నాయని. కావున పాత టైం టేబుల్ 8:45 నిమిషాల నుండి నాలుగు గంటల వరకు దాకా అమలు చేసినా, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్, జిఓ ఎంఎస్ నెం :46 ప్రకారం విధులు కొనసాగించవచ్చని తెలిపారు. ఎస్‌టియు ఎపి గురుకుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ..పిజిటి హిందీ పోస్ట్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఎస్‌టియు గురుకులాల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ టి.రామానాయుడు మాట్లాడుతూ.. గురుకులాల్లో క్వార్టర్స్‌కు గత ఒకటిన్నర సంవత్సరం నుండి పూర్తి హెచ్‌ఆర్‌ఏ పేరుతో దాదాపు రూ.8వేల నుండి రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఈ క్వార్టర్స్ దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించినా, నేటిదాకా ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదని గతంలో లాగా నిర్ణీత హెచ్‌ఆర్‌ఏ వసూలు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఫక్రుద్దీన్, సూర్యుడు, వి.నారాయణ స్వామి, తిరుపతయ్య, టి.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున ఎస్టియు గురుకుల విభాగం జిల్లా నాయకులు జిల్లా, గురుకుల విభాగం నాయకులు, అరుణ్ కుమార్, లక్ష్మినారాయణ, పి.చిన్నన్న, హనుమంతు, వన్నూరు స్వామి, గురుకుల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంకు, డీసీఎంకు ధన్యవాదములు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

పంచాయతీ కార్యదర్శులు ఎన్నో సంవత్సరం లు గా ఎదురు చూస్తున్న పంచాయతీ గ్రేడ్లు రీ గ్రూపింగ్ కొరకు క్యాబినెట్ ఆమోదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, ప్రిన్సిపల్ సెక్రటరీకి, కమిషనర్ కృష్ణ తేజకి అలాగే ఓస్డ్ వెంకట కృష్ణకి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాము, రీ గ్రూపింగ్ క్యాబినెట్ ఆమోదం పొంది నందున వెంటనే ప్రమోషన్ ఛానల్ ద్వారా అవకాశం ఉన్న అందరికీ ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వం ని కోరడమైనదని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్లశంకర్,కార్యదర్శి రమేష్, కోశాధికారి కొండలు, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, నాగేశ్వరావు, శ్రీనివాస్, నాగరాజు, మల్లి కార్జున, ప్రసాద్ రెడ్డి, ఖాదర్ బాషా, సాయి రామ్,సంగమేష్, సత్యానారాయణ, వినయ్, నరేష్, ప్రసాద్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు.



04ATP13_04ATP13.qxd 11-10-2025 PM 10:31 Page 1



# దివ్యాంగులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

## - ఎంపి అంబికా లక్ష్మీనారాయణ




మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ , ఉపకరణాలను పంపిణీ చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నియోజకవర్గ మెడికల్ అసెస్మెంట్ స్క్రీనింగ్ క్యాంపును ప్రభుత్వ హై స్కూల్ భవితా సెంటర్‌లో దివ్యాంగుల ఉపకరణాలను అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. దివ్యాంగులను ప్రభుత్వం అన్ని విధాల అందుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే దివ్యాంగులకు పింఛన్ 3000 నుంచి 6000కి పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా తొందర్లోనే ప్రతి అభ్యర్థికి నాణ్యమైన ఉపకరణాలు అందించబడతాయని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమానికి 250 మంది హాజరైనారు అందులో 180 మంది ఉపకారణాల కొరకు ఎంపికైనారు ఈ కార్యక్రమానికి గౌరవ పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అయినా శ్రీమతి శైలజ గారు, సహిత విద్య విభాగ కోఆర్డినేటర్ అయిన కే.కవిత సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు మరియు మండల విద్యాధికారులు ఐఆర్పీలు దివ్యాంగ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు హాజరరయ్యారు.

# మిడ్ పెన్నార్ ప్రాజెక్టు అభివృద్ధి 5.20 కోట్లు మంజూరు

## - రైతు సంక్షేమం దిశగా మరో చారిత్రాత్మక అడుగు
## - సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపినన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ




సిఎం చంద్రబాబునాయుడుకి మిడ్ పెన్నార్ ప్రాజెక్టు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ (ఫైల్‌ఫోటో), మిడ్ పెన్నార్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూర దృష్టితో చూపుతున్న చొరవ విశేషమైనదని, మిడ్ పెన్నార్ అభివృద్ధి పనుల నిమిత్తం 5.20 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం విడుదల చేసిన నిధులతో మిడ్ పెన్నార్ ప్రాజెక్టులో రబ్బర్ సీల్స్ మార్పిడి, కొత్త వాక్‌వే బ్రిడ్జి నిర్మాణం, రేడియల్ క్రస్ట్ గేట్లకు శాండ్‌బ్లాస్టింగ్, పెయింటింగ్ పనులు చేపట్టనున్న ట్లు, ఈ పనుల ద్వారా ప్రాజెక్టు భద్రత, నిల్వ సావర్థ్యం దీర్ఘకాలిక స్థిరత్వం మరింత బలపడుతుందన్నారు. గత 20 సంవత్సరాలుగా పరిష్కారం కాని మిడ్ పెన్నార్ సౌత్‌కెనాల్ ఫ్లూయిస్‌గేట్ల భర్తీ ఇప్పుడు సాధ్యమవుతోం దన్నారు. దెబ్బతిన్న గేట్ల స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు చేయడం ద్వారా సుమారు ఒక టిఎంసీ నీటి వృథాని నివారించ వచ్చున్నారు. గతంలో 8 వేల ఎకరాలకు అవసరమయ్యే సాగునీరు వృథాగా లీకేజీ ద్వారా వెళ్లేదని, దీనిని ఇప్పుడు నివారించి సాగు నీరు అందించ వచ్చున్నారు. నీటి నిల్వ సామర్థ్యం పెరగడం ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పర్యటక అభివృద్ధి అవకాశాలు కూడా విస్తరించ నున్నాయన్నారు. ఈ నిధుల మంజూరు అనంతపురం జిల్లా అభివృద్ధి పతంలో మరో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం, ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న అచెంచల నిబద్ధతతను ప్రతిబింబిస్తోం దన్నారు. ఈ నిధుల మంజూరులో సహకరించిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారాలోకేష్‌కు శింగనమల నియోజకవర్గ ప్రజల తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం

**బత్తలపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శంగా నిలిచిన మహిళను సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

రైతులు సాగు చేసే పంటలలో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం సాగు పట్ల మొగ్గు చూపాలని పలువురు పేర్కొన్నారు. శనివారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు హాజరైనారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సాగులో ఆదర్శంగా నిలిచిన నెట్టెం నాగేంద్రమ్మను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,వ్యవసాయ శాఖ జెడి,వెటర్ని జెడి తదితర అధికారులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలలో విష పదార్థాలు లేకుండా ప్రకృతి వ్యవసాయంతో పంటలు సాగు చేసే విధంగా కృషి కృషి చేయాలని సూచించారు.

# పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పరిశీలించిన జిల్లా సిపిఐ నాయకుల బృందం

## - పిఎబిఆర్ డ్యాంకు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలి - llటీఎంసీల సామర్థంతో నీటితో నింపాలి



పిఎబిఆర్‌ను పరిశీలిస్తున్న జిల్లా సిపిఐ నాయకుల బృందం

**కూడేరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పిఎబిఆర్)ను శనివారం జిల్లా సిపిఐ నాయకులు బృందం పరిశీలించింది. ఈ బృందంలో అనంతపురం జిల్లా సిపిఐపార్టీ కార్యదర్శి పి.నారాయణ స్వామి, జిల్లా సహాయకార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కేశవరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి మాట్లాడుతూ.. డ్యాంకు మరమ్మత్తులు చేపట్టకుండా, పూర్తిస్థాయి నీటి సామర్థంతో నింపకుండా ప్రభుత్వము,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల దిగువ ఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు అంద కతీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పిఎబిఆర్ కుడికాలువ ద్వారా 49 చెరువులకు నీటిని అందించాల్సి ఉన్నప్పటికీ డ్యాంకి మరమ్మత్తులు చెయ్యాలన్న పేరుతో పూర్తిస్థాయి నీటిని నింపకుండా కాలయాపన చేస్తున్నారని దీనివల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పీఏబీఆర్ డ్యామ్ జిల్లాలోని రైతులను ఆదుకుంటుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా దిష్టిబొమ్మగా మిగిలిపోతుందని ఆరోపించారు.ఈ రిజర్వాయర్ ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్రఆర్థికశాఖమంత్రి పయ్యావులకేశవ్ నియోజకవర్గపరిధిలోనే ఉన్నదని, ఈప్రాజెక్టుపై మంత్రికి ఎంతోఅనుభవం కూడా ఉందని ఆయన ప్రత్యేక చొరవతీసుకొని పూర్తిస్థాయి నీటినినింపి కుడికాలువ ద్వారా రైతులకు సాగునీటిని అందించి చెరువులు అన్నింటిని కూడా నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు. రబీసీజన్ ప్రారంభం అయినప్పటికీ కూడా రైతులకు ఇప్పటివరకు సబ్సిడీ పప్పుసెనగ విత్తనాలను అందించకపోవడం చాలాబాధాకరమైన విషయం అనిఅన్నారు. అదేవిధంగా పేదలకు వరంగా ఉన్న ఆరోగ్యశ్రీని ప్రభుత్వం బకాయిలు చెల్లించలేని కారణంగా ప్రైవేట్‌ఆసుపత్రి యాజమాన్యంవారు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారని, ప్రభుత్వం తక్షణమే బకాయిపడ్డ 2,700 కోట్ల రూపాయలను విడుదలచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లా పార్టీసహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. పీఏబీఆర్‌డ్యామ్‌లోప్రస్తుతం ఐదు టీఎంసీలు నీరునిల్వ ఉన్నప్పటికీ విద్యుత్ వినియోగానికి 520క్యూసెక్కుల నీటిని వాడుకొని దిగువకు విడుదల చేస్తున్నారన్నారు.11 టీఎంసీల నీటి సామర్థం కలిగిన పీఏబీఆర్ డ్యాంకు ఏరోజు కూడా పూర్తిస్థాయి నీటిని నింపలేదని ఆరోపించారు. డ్యామ్ కుడి కాలువ ద్వారా ఐదు టీఎంసీల నీటినిజిల్లాలోని ఉరవకొండ, రాప్తాడు, సింగనమల,ధర్మవరం నియోజక వర్గంలోని 49 చెరువులకు నీటిని ఇవ్వాలని జీవోలు ఉన్నప్పటికీకూడా అమలు కావడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయంచేయాలన్నారు. చెరువులకుమరియు కుడి కాలువకు ఐదు టీఎంసీలు నీటిని విడుదల చేయకపోతే సిపిఐ పార్టీ రైతుల పక్షానపోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, కూడేరు మండల కార్యదర్శి నాగేంద్ర పార్టీ నాయకులు పెరుగు సంగప్ప, రైతు సంఘం నాయకులు రమణ, వెంకటేశ్వర్లు, అరవకూరు మలరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హిందూపురం టీం భేష్

## అభినందించిన బాలయ్య



బాలయ్యతో సభ్యుల బృందం

**హిందూపురం అక్టోబర్ 11 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ కి చెందిన ప్రతినిధుల బృందం స్వచ్ఛ హిందూపురం పేరుతో వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న సేవలపై ఎమ్మెల్యే బాలకృష్ణ అభినందించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం శనివారం ఎమ్మెల్యే హిందూపురం వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛ హిందూపురం టీం సభ్యులు యుగంధర్ చింటూ, భార్గవ్ తదితరులు బాలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ వార్డులో రోడ్లను ఉడ్చుడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, చెత్త నిర్వహణ పై ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం ప్రశంసనీయమని బాలయ్య పేర్కొన్నారు. ఇదేవిధంగా మున్సిపాలిటీ అంతా పరిశుభ్రంగా చేసేందుకు మీ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడేలా చూడండి..

## ఎప్పటికప్పుడు కేసుల్లో పురోగతి కనిపించాలి
## జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్టు



హాజరైన కోర్ట్ కానిస్టేబుల్‌లు, మానిటరింగ్ సిబ్బంది

కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సినెంబర్లను తీసుకునేందుకు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్తచట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతికేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీతో పాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి , కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలపై ప్రభుత్వ నిర్ణయం విరమించుకోవాలి

## - లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
## - పేదల సంక్షేమం కోసమే ఆనాడు వైద్య కళాశాలల స్థాపన
## - వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు కురుబ నాగిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**



వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు కురుబ నాగిరెడ్డి

పేదల వైద్యం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయంను ప్రభుత్వం మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు కురుబ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలోపై విధంగా వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల వైద్య సేవల నిమిత్తం గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 17 కళాశాలలను తెలుగుదేశం ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం ప్రైవేటీకరణ అనే అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడుకు పేద ప్రజల బాగుపడడం ఇష్టం లేకనే ఆయన పేదలకు విద్యా, వైద్యాన్ని నీరుగార్చి భ్రష్టు పట్టించారని విమర్శించారు. కేవలం పేదల సంక్షేమం కోసమే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వైద్య కళాశాలలతో పాటు మరో 17 కళాశాలను తీసుకొచ్చి గ్రామీణ క్లస్టర్ వైద్య విధానాన్ని, ఇంటింటికి డాక్టర్ విధానాన్ని జగన్మోహన్ రెడ్డి తెస్తే ఆ నిర్ణయాలు అన్నింటినీ తుంగలో తొక్కి పేదల సంక్షేమాన్ని టిడిపి విస్మరించిందన్నారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక వైద్య విద్యతో పాటు వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.8,300 కోట్లతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. కోవిడ్ తర్వాత ప్రారంభించి రెండేళ్లలోనే 7 మెడికల్ కళాశాలలు పూర్తి చేశారు. 2023-2024లో ఐదు కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని అన్నారు. త్వరలోనే వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని విరమించుకోవాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో నైనా తెలుగుదేశం ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన కోరారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యా విధానాలకు వేలాది కోట్లు వెచ్చించిన ఖర్చు చేసి తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను గుర్తు చేశారు. చంద్రబాబు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలలోకి తీసుకువెళ్తామన్నారు. ఇకనైనా వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని విరమించుకోకపోతే ప్రజల నుంచి గట్టి గుణపాఠం ప్రభుత్వానికి చెప్పాల్సి ఉంటుందన్నారు. వీటి కోసం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎటువంటి పోరాటాలకైనా సిద్ధమని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# పార్వతీ పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**బుక్కపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



పూలమాలలతో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న దృశ్యం

పార్వతీ పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు. బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పార్వతీ చంద్రమోళీశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట తోపాటు ధ్వజ స్తంభం ప్రతిష్ఠ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఆలయంలో కొబ్బరికాయ కొడుతున్న మాజీ మంత్రి పల్లె

ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు సుపరిపాలన సాగాలని ఆ పరమేశ్వరుణ్ణి కోరుకొంటున్నాను అన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధి గా కురిసి పాడి పంటలు బాగా పండి సిరి సంపదలతో రైతాంగం ఆనందంగా ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం కృష్ణాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త నారాయణస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు నారాయణస్వామి సతీమణి ఉమాదేవి, కుమారుడు పోషిత్ ,చెల్లెలు కొమ్మినేని భువనేశ్వరీ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట టిడిపి నాయకులు అపస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ నారాయణ స్వామి ,లక్ష్మీనారాయణ ,గంగాధర్, కిష్టప్ప ,కృష్ణాపురం గ్రామస్తులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

## -మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



శివాలయాన్ని సందర్శిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

ఈఏడాది కార్తీకమాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. కార్తీకమాసంకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలన్నారు. కార్తీకమాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ కమిటీ వారికి తెలియచేశారు. ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, సభ్యులు రంగనాథరెడ్డి, అర్చకులు, సిబ్బంది వున్నారు.

# ఏఐఓఎన్‌ఎస్‌ఐ బెంగళూరు ఆధ్వర్యంలో పివికెకె ఐటిలో ఆధునిక వీఎల్‌ఎస్‌ఐ ల్యాబు ప్రారంభం

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**



ల్యాబ్‌ను ప్రారంబిస్తున్న దృశ్యం

అనంతపురంలోని పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏఐఓఎన్ఎస్ఐ బెంగళూరు సంస్థ సహకారంతో అత్యాధునిక వీఎల్ఎస్ఐ డిజైన్ ల్యాబొరేటరీ ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా రూ.20 లక్షలు విలువైన కెడెన్స్ ఈడీఏ టూల్స్ పీవీకేకే ఐటీ విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. విద్యార్థులు, పరిశోధకులు వీఎల్ఎస్ఐ, సెమీ కండక్టర్ టెక్నాలజీలలో ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందవచ్చు. చిప్ డిజైన్, సర్క్యూట్ ఆప్టిమైజేషన్, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ వంటి విభాగాలలో ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, రీసెర్చ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. ఇందువల్ల విద్యార్థులు పరిశ్రమల్లో ఉపయోగించే నూతన సాంకేతికతలను నేర్చుకునే అవకాశం కలిగి, పరిశ్రమవిద్యా సంస్థల పరస్పర సంబంధాలను బలోపేతం చేయడం, ఉద్యోగావకాశాలను పెంచడం, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి లక్ష్యాలను పివికెకె ఐటిలో ఈ భాగస్వామ్యం సాధించనుందన్నారు. పివికెకె ఇనిస్టిట్యూట్‌ఆఫ్‌టెక్నాలజీ ఛైర్మన్‌డా.పల్లెకిషోర్ మాట్లాడుతూ" వీఎల్ఎస్ఐ టెక్నాలజీ భవిష్యత్తు ఇంజనీర్లకు మంచి మంచి ఉపాధి అవకాశాలను అందిస్తుంది. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి" అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ..ఈ ల్యాబ్ ఏర్పాటు ద్వారా పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రయోగాత్మక బోధన, పరిశోధన, పరిశ్రమ సంబంధాలు వంటి రంగాలలో మరింత ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.దీప్తి జోర్దానా, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, అనురాగ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనంలో మనం..!



వనం మనం కార్యక్రమంలో కలెక్టర్‌తో అధికార బృందం

**మొదటిపేజీ తరువాయి...** కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వనం మనం కార్యక్రమంలో జిల్లాలో అన్ని శాఖల యొక్క సమన్వయముతో జిల్లా వ్యాప్తంగా 27,23,585 మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఇంకను మనకు నవంబర్ చివరి వరకు అవకాశం ఉందని, కావునా మొక్కలు కావాల్సిన వారందరు అటవీశాఖ వారి వద్ద ఇంకను ఉన్న 13 లక్షల మొక్కలను సద్వినియోగం చేసుకొని శ్రీసత్యసాయి జిల్లాను గ్రీన్ సత్యసాయిగా చేయాల్సిందిగా సూచించారు. తదుపరి ఇంటింటికి చెట్టు అనే కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని ప్రతి ఇంటికి ఒక్కొక్క మొక్కను ఉచితంగా సరఫరా చేయవలసిందిగా సామాజిక వన విభాగం డిఎఫ్ఓకు సూచించారు. మన జిల్లా లోని దేవాలయాలు, చర్చిలు, మసీదులు తదితర పుణ్య క్షేత్రాల వద్ద భక్తులకు ఉచితంగా దేవత సంబంధిత మొక్కలను సరఫరా చేయాలన్నారు. జిల్లా సామాజిక వన విభాగము డిఎఫ్ఓ జి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంకను మిగిలిన నీడనిచ్చే, పండ్లనిచ్చే మరియు పూల మొక్కలను కలెక్టర్ సూచనల మేరకు నర్సరీ వారీగా ఇన్‌చార్జ్ అధికారులను నియమించి ప్రజలకు కావాల్సిన సేవలను అందించుట కొరకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అలాగే జిల్లాలోని అధికారులు, అనధికారులు మరియు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రీన్ సత్యసాయిని రూపొందించుటలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, వన విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.